
తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

శనివారం, అక్టోబర్ 04, 2025 | సంపుటి-1 సంచిక-292 పేజీలు-12

The Largest Readers Local Digital Daily



# యువ ఐకాన్ విక్రమ్‌రెడ్డి!

## చిలుముల కుటుంబంలో రాజకీయ వారసుడు

- నిస్వార్ధ సేవకు నిలువుటద్దం
- యువతలో మంచి క్రేజీ ఉన్న నాయకుడు
- పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర
- పదవుల కన్నా ప్రజాసేవే మిన్నగా భావించిన నాయకుడు
- కాంగ్రెస్ అధిష్టానం గుర్తిస్తే స్థానిక సంస్థల్లో మంచి ఫలితాలు

3





నర్సాపూర్ నియోజకవర్గంలో చిలుముల కుటుంబానికి ఓ ప్రత్యేక గుర్తింపు ఉంది. ఆ కుటుంబం నుండి వారసుడిగా, రాజకీయ వంశోద్ధారకుడుగా...యువ నేతగా చిలుముల విక్రమ్‌రెడ్డి తెరపైకి వస్తున్నారు...తాతకు తగ్గ తనయుడిగా..తండ్రికి తగ్గ వారసుడిగా పేరు తెచ్చుకుంటు న్నారు...గ త అసెంబ్లీ ఎన్నికల్లో యువతను ఆకర్షించి బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు ఎమ్మెల్యేగా పోటీ చేసిన సునీతారెడ్డి విజయం వెనుక ఎంతో కృషి చేశారు.. నర్సాపూర్ నియోజకవర్గంలో గట్టి పట్టున్న యువ నేతగా గుర్తింపు పొందడమే కాకుండా అందరితో కలిసిమెలిసి ఆత్మీయతను పంచుకునే వ్యక్తిగా పేరు తెచ్చుకున్నారు. తాత విఠల్‌రెడ్డి అసలైన వారసుడిగా, మదన్ రెడ్డి నమ్మిన బంటుగా ప్రజల నోటిలో నానుతూ పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీలో మదన్ రెడ్డి తో పాటు చేరిన విక్రం రెడ్డి పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నారు. అయితే ఆ యువనేతను సరియైన విధంగా పార్టీ వినియోగించుకోవడం లేదనే విమర్శ ప్రజల నుండి వినిపిస్తోంది. యువతలో మంచి క్రేజీ ఉన్న నేతకు సరియైన గుర్తింపు ఇవ్వాలని ప్రజలు ముక్తకంఠంతో వినిపిస్తున్నారు.

(ప్రత్యేక ప్రతినిధి-సిరిన్యూస్)



# ప్రజలందరూ భక్తి భావం కలిగి ఉండాలి

- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రామాలయం,హనుమాన్ దేవాలయాల్లో పూజలు
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన నిర్వాహకులు

4

### సంగారెడ్డి రూరల్ ఎస్ఐపై

# సస్పెన్షన్ వేటు

- ఓ కేసు సంబంధిత వ్యక్తి నుండి డబ్బు డిమాండ్
- విచారణ నివేదిక ఆధారంగా పై అధికారులకు సిఫార్సు చేసిన జిల్లా ఎస్పీ
- మల్టీ జోన్-2 ఐజీపీ ఆదేశాల మేరకు సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు

4

# ఘనంగా వనదుర్గామాత నిమజ్జనోత్సవం

- శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

4



# బీఆర్ఎస్ జండా ఎగరేయాలి

- మూడు గ్రామ పంచాయతీల్లో మన సత్తా చాటాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి
- ఎమ్మెల్యేను కలిసిన తుక్కాపూర్, కొల్చారం బీఆర్ఎస్ పార్టీ నాయకులు

6

# ఊపందుకున్న పల్లె రాజకీయాలు



- బలమైన అభ్యర్థుల వేటలో ప్రధాన పార్టీలు
- టికెట్ల కోసం పార్టీ ముఖ్య నేతల చుట్టూ ఆశావాహుల చెక్కర్లు
- గెలిచే సత్తా ఉన్న నేతలకే టికెట్లు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనే యోచనలో బిఆర్ఎస్ పార్టీ
- అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వైపల్యం

6

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మెదక్ జిల్లాలోని గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. బతుకమ్మ ,దసరా, పండుగల వేళ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో పోటీలో ఉండాలనుకున్న నేతలు పండగను ఆసరాగా చేసుకొని ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో దసరా పండగను ఆసరా చేసుకుని ఓటర్లకు విందులు ఏర్పాటు చేసి వారిని మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,సర్పంచ్, ఎన్నికల తేదీలను జిల్లా అధికారులు ప్రకటించడంతో, పాటు రిజర్వేషన్లు జారీ చేయడంతో, పోటీ కోసం ద్వితీయ శ్రేణి నాయకులు తహతహలాడుతున్నారు, గ్రామ పంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలు అన్వేషణ మొదలుపెట్టగా, ప్రజల మధ్య పలుకుబడితోపాటు, ఆర్థికంగా బలంగా ఉన్న నేతలను ఎంపిక చేసి ఎన్నికల బరిలో దింపేలా కసరత్తు చేస్తున్నారు. గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సంకేతాలను అందిస్తున్నాయి.

- మెదక్, రూరల్, (సిరి న్యూస్)

# స్వామియే శరణం అయ్యప్ప

- అయ్యప్ప శరణు ఘోషతో శబరిమల యాత్రలో సంగారెడ్డి స్వాములు
- -30 మంది స్వామీలతో 50 రోజుల మహా పాదయాత్ర
- –1600 కిలోమీటర్లు, సాహితీ రాము గురు స్వామి ఆధ్వర్యంలో శబరిమల యాత్ర

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్):** సంగారెడ్డి పట్టణం నుండి బయలుదేరిన స్వాముల గుంపు, కాలినడకన సాగుతున్న మహా పాదయాత్ర, ప్రతి అడుగులోనూ అయ్యప్ప శరణం ఘోషలు, భక్తి పారవశ్యంలో తలమునకలై కష్టాలను మరచిపోయిన స్వాములు, గమ్యం ఒక్కటే శబరిమల శ్రీమణికంఠ స్వామి వారి దర్శనం. అక్టోబర్ 6న సంగారెడ్డి నవరత్నాలయ అయ్యప్ప దేవస్థానంలో ఇరుముడులు కట్టి బయలుదేరిన ఈ యాత్ర, 50 రోజులపాటు మొదట తిరుపతి దర్శనం తరువాత కాణిపాకం తరువాత అరుణాచలం గిరి ప్రదర్శన అక్కడినుండి శబరిమలైకి చేరుకుంటారు. ఈ పాదయాత్ర తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ మీదుగా సాగి, నవంబర్ 15న శబరిమల సన్నిధి చేరి స్వామివారిని దర్శించనుంది.



## –మూడోసారి మహా పాదయాత్ర

ఇప్పటికే ఈ బృందం రెండు సార్లు పాదయాత్ర చేసి అయ్యప్ప స్వామి వారిని దర్శించుకుంది. తొలిసారి 23 మంది, రెండోసారి 25 మంది, ఈసారి 30 మంది భక్తులు పాల్గొంటున్నారు. స్వామి వారిని చూడాలనే కోరిక మమ్మల్ని మూడోసారి మహా పాదయాత్ర చేయించింది. స్వామి అనుగ్రహం ఉంటే మరల కూడా యాత్ర చేస్తాం అని గురుస్వామి సాహితీ రాము తెలిపారు.

## నిత్య క్రమంలో యాత్ర స్వాముల దినచర్య ప్రత్యేకం

ఉదయం 4 గంటలకు లేచి పూజాది కార్యక్రమాలు, ఉదయం 11 వరకు పాదయాత్ర, మధ్యాహ్నం చిన్న విరామం, సాయంత్రం 8 గంటల వరకు తిరిగి యాత్ర, సమీపంలోని దేవాలయంలో రాత్రి పూజలు చేసి అక్కడే విశ్రాంతి. మొదటి వారం రోజుల్లో కాళ్లకు బొబ్బలు పడతాయి. కానీ స్వామి వారిని చూడాలనే సంకల్పం ఆ నొప్పిని మరిపించింది అని స్వాములు చెప్పుకున్నారు.

కష్టాలు - భక్తి కలయిక

ప్రతి రాష్ట్రంలో స్థానిక స్వాములు, భక్తులు తోడై భజనలు, కీర్తనలతో ఉత్సాహం నింపారు.

మొదట రోజుకు 20 కిలోమీటర్లే నడిచినా, తరువాత వేగం పెంచి రోజుకు 40 కిలోమీటర్ల మేర సాగారు.

భక్తి, విశ్వాసం, అయ్యప్ప శరణు ఘోషలే వారిని ముందుకు నడిపించాయి.

## –లోకకల్యాణం సంకల్పం

ఈ యాత్ర మన కోరికల కోసం కాదు. ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని, రైతుల పొలాలు పంటలతో నిండాలని సంకల్పంతో ఈ పాదయాత్ర చేస్తున్నాం అని గురుస్వామి సాహితీ రాము వివరించారు. ఈ పాదయాత్రకు జ్యోతిర్వాసు విద్యాపీఠం వ్యవస్థాపకులు డాక్టర్ మహేశ్వరశర్మ సిద్ధాంతి ప్రారంభం చేయ నున్నారు

గమ్యం శబరిమల 50 రోజులు, 1600 కిలోమీటర్ల పాదయాత్ర పూర్తయ్యాక, పంబ చేరి కాలకృత్యాలు ముగించుకుని చిన్నపాదం ద్వారా స్వామివారి దర్శనం పొందనున్నారు. అనంతరం ఇరుముడులు సమర్పించి మొక్కుతీర్చుకుని, స్వామి ఆశీర్వాదంతో తిరుగు ప్రయాణం మొదలుపెట్టనున్నారు.

## –భక్తి యాత్ర – ప్రేరణగా మారిన సంగారెడ్డి స్వాములు

సంగారెడ్డి నుండి బయలుదేరిన ఈ బృందం ఇప్పుడు వేలాది భక్తులకు ప్రేరణగా నిలుస్తోంది. కష్టాలను భరించి, అచంచల భక్తితో సాగుతున్న ఈ మహా పాదయాత్ర, భక్తి ఉంటే అసాధ్యం ఏదీ లేదు అని చెబుతోంది. అయ్యప్ప శరణం - స్వామి శరణం అని ఘోషల మధ్య కొనసాగుతున్న ఈ యాత్ర, నవంబర్ 16 న స్వామి వారిని దర్శించుకొని కన్నుల పండుగ చేసుకోని తిరుగు ప్రయాణమవుతారు. సంగారెడ్డి కి వచ్చాక నవంబర్ 30 వ తారీఖున రాము తన స్వగృహంబున 18 పడిపూజ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు.








# విజయ కిరణాలు

మిత్రమా!
నీకు
ఆనందం దూరమవుతుంది
అసూయ ఎక్కువైతే
ఆత్మీయులు దూరమవుతారు
అహంకారం అతిశయిస్తే
అందరూ విరోధులవుతారు
మాట మితిమీరితే

అందుకే
నీవు ఎదిగే కొద్దీ ఒదిగే ఉండు
ఎక్కడ నెగ్గాలో, తగ్గాలో తెలిసి మెలుగు
మంచి సమయం చెప్పి రాదు
చెడు సమయం చెప్పి పోదు
అతిగా ఆలోచించడం మానుకో!
కాలంతో పాటు నడవడం నేర్చుకో!

ఇక్కడ
నీవు నిలువవు శాశ్వతంగా
నీలోని మంచితనమే
నిన్ను నిలుపుతుంది శాశ్వతంగా
నీవు గెలవాల్సింది బయటున్న
శత్రువులతో కాదు
నీలో దాగిన ఆరుగురితో
యుద్ధం చేసి గెలువు ముందు
రేపటి విజయాల వెలుగు కిరణాలను చూడాలనుకుంటే
నేటి కష్టాల కటిక చీకటితో
నీవు యుద్ధం చేయాల్సిందే!
ఆ నిరంతర యుద్ధంలో
నీవు విజయుడిగా నిలబడాలంటే
నీలో కర్తవ్యనిష్ఠను పెంచుకో!
నీలోని ఆత్మశక్తిని దర్శించుకో!
నీ విజయాల లక్ష్యాన్ని చేరుకో!
ని విజయ రహస్యమిదే అని తెలుసుకో!



"సాహిత్య కళా విభూషణ"
**చౌదూరి నరసింహారావు**
కవి, పత్రికా రచయిత,
విశ్లేషకులు



# యువ ఐకాన్ విక్రమ్‌రెడ్డి!

## చిలుముల కుటుంబంలో రాజకీయ వారసుడు



- నిస్వార్థ సేవకు నిలువుటద్దం
- యువతలో మంచి క్రేజీ ఉన్న నాయకుడు
- పార్టీ కార్యక్రమాల్లో చురుకైన పాత్ర
- పదవుల కన్నా ప్రజా సేవే మిన్నగా భావించిన నాయకుడు
- కాంగ్రెస్ అధిష్ఠానం గుర్తిస్తే స్థానిక సంస్థల్లో మంచి ఫలితాలు



(ప్రత్యేక ప్రతినిధి - సిరిన్యూస్) చిలుముల కుటుంబం నుండి మరో యువ నేత విక్రమ్‌రెడ్డి ప్రజల మన్నలు పొందుతున్నారు. చిలుముల రాజకీయ వంశోద్ధారకుడుగా, ఇచ్చిన మాట కోసం ఇంతటి కష్టానైనా భరించి ఎంత దూరమైనా వెళ్ళగలిగే వ్యక్తిగా గుర్తింపు పొందారు. రాజకీయంగా యువత ఫాలో యింగ్ అధికంగా ఉన్న నేతగా విక్రమ్‌రెడ్డి పేరు వినిపిస్తుందంటే అర్థం చేసుకోవచ్చు. కానీ గతకొంత కాలంగా విక్రమ్‌రెడ్డి మౌనంగా ఉంటున్నారనే ప్రచారం సాగుతోంది. అతన్ని సరియైన విధంగా కాంగ్రెస్ పార్టీ గుర్తింపునిస్తే నర్సాపూర్ నియోజ కవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో మంచి ఫలితాలు ఉంటాయని కార్యకర్తలు, నాయకులు భావిస్తున్నారు. ప్రతి ఒక్క వ్యక్తిని పేరు పెట్టి పలకరించే నాయకుడుగా తాత విఠల్‌రెడ్డి లక్షణాలను పునికి పుచ్చుకున్న మనవడిగా గుర్తింపు పొందారు. గ్రామంలో ఒక వ్యక్తిని ఒకసారి చూస్తే ఎక్కడ తారసపడిన ఎన్ని రోజుల తర్వాత అయినా ప్రతి ఒక్కరిని గుర్తుంచుకొని పేరు పెట్టి పలకరించేవారని పలు గ్రామాల ప్రజలు చెబుతుంటారు.

### సేవ చేసినా దక్కని గుర్తింపు..

రాజకీయంగా పలు కార్యక్రమాలలో చురుకైన నాయకుడిగా ఉంటూనే ఎలాంటి పదవులను ఆశించలేదు. ఆయన చేసిన పనికి తగిన గుర్తింపు రాలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కౌల్చారం, కౌడిపల్లి, వెల్దుర్తి మండలాల యువకులను పార్టీలో చురుకుగా పనిచేయడానికి కావలసిన నైపుణ్యాలు నేర్పించి పార్టీ కార్యక్రమాలలో, బైక్ ర్యాలీలలో, పార్టీ పిలుపునిచ్చిన అన్ని కార్యక్రమాలలో పెద్ద ఎత్తున యువకులు పాల్గొని విజయవంతం చేయడానికి చాలా కష్టపడిన నాయకుడు విక్రం రెడ్డి. కరోనా సమయంలో పేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టి బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కూడా గ్రామాలలో విజయవంతంగా పంపిణీ చేశారు. నిస్వార్థంగా ప్రజల సేవ చేసి ఏదో ఒక రోజు గుర్తింపు వచ్చి పార్టీ మంచి పదవులు అందిస్తుందని పార్టీ కొరకు కష్టపడిన వారికి మంచి స్థానం దక్కుతుందని నమ్మకంతో ముందుకు వెళ్తున్నారు. ఇతర పార్టీల నేతలు అవకాశాన్ని కల్పించినప్పటికీ కూడా తాను నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నేటి వరకు తన ప్రత్యేక తను చాటుకున్న ప్రజల నాయకుడు విక్రమ్ రెడ్డి. చిలుముల కుటుంబంలో రాబోయే కాలంలో గొప్ప నాయకునిగా ప్రజల సేవ చేయాలని ఆశయంతో తన కార్యాచరణను ముందుకు తీసుకు వెళుతున్నారు. ఎన్ని అవాంతరాలు వచ్చినా తన లక్ష్యం వైపు తను అనుకున్నది సాధించే వరకు కష్టపడుతూనే ఉంటాడని పలువురు సన్నిహితులు తెలిపారు. హైదరాబాద్ మున్సిపల్ ఎలక్షన్ అడిక్ మెట్ ఎన్నికలలో చురుకైన పాత్ర వహించి కార్పొరేటర్ల గెలుపుకు అహర్నిశలు కృషి చేసిన యువ నేతగా విక్రమ్‌రెడ్డికి గుర్తింపు వచ్చింది.

### నిరాడంబరుడుగా మెలిగే వ్యక్తి...

ప్రతి ఒక్కరిని సమానంగా చూడడమే కాకుండా వారితో అత్మీయతను పంచుకునే విక్రమ్‌రెడ్డి అంటే అందరికి అభిమానం. కుల, మత బేధాలు కుండా అందరితో కలిసి భోజనం చేయడం, మరీ ముఖ్యంగా యువతకు ఐకాన్‌గా మారడం విశేషం. తనవారికి ఆపద వస్తే ఆదుకునే వ్యక్తిగా, తనను నమ్మి వచ్చిన వారిని తన సొంత వారిగా చూసుకునే మనస్తత్వం కలిసిన వ్యక్తి విక్రమ్‌రెడ్డి. గతంలో ఎమ్మెల్యేగా మదన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు అధికారిక పర్యటనలు తెలియగానే గ్రామాలలో ఉన్న యువకులను, గ్రామ నాయకులను సన్నద్ధం చేసి కార్యక్రమాలలో పాల్గొని విజయవంతం చేయడంలో సిద్ధహస్తుడుగా పేరుపొందారు. రాజకీయ పరిణామాలతో మదన్ రెడ్డి కాంగ్రెస్ లో చేరడంతో విక్రం రెడ్డి సైతం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇలా ఉండగా నామినేటెడ్ పోస్టులు ఆయన వద్దకు వచ్చినా వద్దని గౌరవంగా తిరస్కరించి ప్రజలలోనే నిరంతరం



కలిసి ప్రజల కష్టసుఖాలలో కలిసిపోయి ప్రజల మనిషిగా పేరు తెచ్చుకున్నారు. నేను ఇప్పుడే పదవులను ఆశించలేదు..చాలా భవిష్యత్తు ఉందని, రాబోయే కాలంలో మా తాతల వారసత్వాన్ని పునికి పుచ్చుకొని రాబోయే కాలంలో తప్పకుండా అంతటి స్థాయిలోకి వస్తానని విక్రమ్‌రెడ్డి నక్కచ్చిగా చెబుతున్నారు.







# ప్రజలందరూ భక్తి భావం కలిగి ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- రామాలయం,హనుమాన్ దేవాలయాల్లో పూజలు
- ఆలయ మర్యాదలతో స్వాగతం పలికిన నిర్వాహకులు

మెదక్ ప్రతినిధి:అక్టోబర్ 03(సిరి న్యూస్)ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన భక్తి భావంతో మెలిగినట్లయితే దైనందిక జీవితంలో భగవంతుని దివ్యానుగ్రహం లభిస్తుందని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. గురు



వారం మెదక్ పట్టణంలోని గాంధీనగర్ లో గల హనుమాన్ దేవాలయం లో దసరా సందర్భంగా దుర్గామాత ఆలయాన్ని కలెక్టర్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వేద పండితులు గౌరవప్రదంగా ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు.గాంధీనగర్ ఆంజనేయ స్వామి, కనకదుర్గ మాత స్వామి ఆలయంలో, మెదక్ రామాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో మెదక్ కలెక్టర్ రాహుల్ రాజ్ సతీసమేతంగా పాల్గొని ఆలయ సాంప్రదాయం ప్రకారం పూజలో పాల్గొని కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్నా రు. అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దుర్గామాత, దివ్యానుగ్రహంతో జిల్లాలో ప్రజలందరూ సుఖ శాంతులతో సుభిక్షంగా ఉండాలని, కోరుకున్నట్లు వివరించారు.



# వనదుర్గామాత నిమజ్జనోత్సవం

- శోభాయాత్రలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి

**మెదక్ రూరల్ అక్టోబర్ 3, (సిరి న్యూస్):** పాపన్నపేట మండలంలోని కొడపాక, సీతానగర్ గ్రామాల్లో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం దుర్గామాత నిమజ్జనం శోభాయాత్రలో మెదక్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మదేవేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి, మండల నాయకులతో కలసి పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం మహిళతో కలసి కోలాటం ఆడి సందడి చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ,దుర్గామాత శోభయాత్ర పాల్గొన్నడం సంతోషంగా ఉంది అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, ఏడుపాయల దేవస్థానం మాజీ చైర్మన్ బాలా గౌడ్, మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు జగన్, మాజీ సర్పంచ్ లు సంగప్ప,సంజీవ రెడ్డి,బద్రి మల్లేశం వెంకట్ రాములు, నాయకులు కాశినాథ్ రావు,బెజగం శంకర్ గుప్తా, శ్రీనివాస్ గౌడ్, భూషణం, చారి , భాషప్ప,కృష్ణ, సాయి వర్ధన్ గౌడ్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో దసరా సంబరాలు

- గ్రామాలలో శమీ పూజ
- మంబాపూర్ లో సీతారాముల ఊరేగింపు
- గుమ్మడిదలలో రావణాసురుల దహనం

**గుమ్మడిదల సెప్టెంబర్ 3( సిరి న్యూస్ ):** చెడుపై విజయం సాధించినందుకు జరుపుకునే సంబరాలలో ఒకటైన దసరా పండుగ. గురువారం గుమ్మడిదల పారిశ్రామిక వాడలోని అన్ని గ్రామాలలో దసరా పండుగను ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఉదయం నుండే గ్రామాలలో పండుగ వాతావరణం ఏర్పడింది. సాయంత్రం సమయంలో గ్రామాలలో ఓం జండాలను ఎగురవేసిన అనంతరం శమీ పూజా కార్యక్రమాలను నిర్వహించి దసరా పండుగ శుభాకాంక్ష లు తెలుపుకున్నారు. తెలంగాణలో అందరూ జరుపుకునే అతి పెద్ద పండుగ అయినా దసరా రోజు చిన్న పెద్ద అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

### చుక్క ముక్క కు కష్టాలు

తెలంగాణలో దసరా వచ్చింది అంటే ప్రతి ఒక్కరి ఇంటిలో సుక్క ముక్క తప్పకుండా ఉంటుంది కానీ అదే రోజు గాంధీ జయంతి రావడంతో సుక్క వేసుకోవడానికి వైన్ షాపులు బంద్ కావడంతో వారికి అంతంత గానే సుక్క దొరికింది అదేవిధంగా జంతు బలి నిషేధమంటూ మటన్ షాపుల యజమానులకు సంబంధిత శాఖ అధికారులు నోటీసులు జారీ చేయడంతో ముక్కకు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. బుధవారం రాత్రి మటన్ షాప్ యజమానులు తెల్లవారిలోపు అమ్మి బంధు నిర్వహించారు కొందరికి దొరికింది మరికొందరికి దొరకకపోవడంతో ఇబ్బందులను ఎదుర్కొన్నారు అది పెద్ద పండుగ అయిన దసరా రోజు తప్పనిసరిగా నైవేద్యం పెట్టాలని ఆచారం ఉండడం మూలాన చాలామంది ఇబ్బందులను ఎదుర్కొన్నామని ముచ్చట్లు వినిపించాయి.

### గుమ్మడిదలలో భారీ రావణ దహనం

మండల కేంద్రమైన గుమ్మడిదల శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పూజలు జరిపిన అనంతరం సేవా కార్యక్రమాన్ని



గ్రామంలోని ప్రధాన వీధుల గుండా నిర్వహించిన అనంతరం బస్టాండ్ వద్ద దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వివిధ రకాల రావణ దహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల గ్రామాల నుండి భారీ సంఖ్యలో జనం తరలి రావడంతో ప్రధాన రహదారి జన సందోహంగా మారిపోయింది. చాలా దూరం ట్రాఫిక్ అంతరాయం ఏర్పడడంతో స్థానిక పోలీసులు గ్రామంలోని వీధుల గుండా తరలించారు. అనంతరం ఒకరినొకరు పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.





# సంగారెడ్డి రూరల్ ఎస్ఐపై సస్పెన్షన్ వేటు

- ఓ కేసు సంబంధిత వ్యక్తి నుండి డబ్బు డిమాండ్ చేసిన ఎస్ఐ రవీందర్ పై ఎస్పీ సీరియస్
- ప్రాథమిక విచారణ నివేదిక ఆధారంగా
- పై అధికారులకు శాఖపరమైన చర్యలకు సిఫార్సు చేసిన జిల్లా ఎస్పీ..
- మల్టీ జోన్-2 ఐజీపీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్):** సంగారెడ్డి రూరల్ పోలీసు స్టేషన్ కు సంభందించిన జోగిపేటకు చెందిన యూట్యూబర్ కేసులో రవీందర్ ఎస్ఐ ఒక వ్యక్తి నుండి డబ్బులను అడిగినందుకు గాను, సంబంధిత వ్యక్తి డబ్బులు ఇవ్వలేనని, మన:స్థాపానికి లోనై నదిలోకి దూకి అదృశ్యమయ్యాడు. అందుకు సంబంధించి మిస్సింగ్ అయిన వ్యక్తి యొక్క భార్య జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేయడంతో, ఎస్పీ సంగారెడ్డి డీఎస్పీ ద్వారా ప్రాథమిక విచారణ జరిపించి, నివేదిక ఆధారంగా ఉన్నతాధికారులకు రూరల్ ఎస్ఐ పై క్రమశిక్షణ చర్యలకు సిఫార్సు చేసి, మల్టీ జోన్-2 ఐజీ ఆదేశాల మేరకు సంగారెడ్డి రూరల్ ఎస్ఐ రవీందర్ ను విధుల నుండి సస్పెండ్ చేసినట్లు తెలిపారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం, అవినీతి ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని, ఏ స్థాయి లో ఉన్న వారైన శాఖపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.

# జల్సాల కోసం ప్రాణాలు తీశారు

- కత్తితో పొడిచి లారీ డ్రైవర్ హత్య
- 48 గంటలలోనే కేసును

**ఛేదించిన సంగారెడ్డి పోలీసులు**

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబరు 3 (సిరి న్యూస్):** వెల్డింగ్ షాప్లో పనిచేసే ముగ్గురు కు ర్రాళ్లు జల్సాల కోసం దారి దోపిడీలు, హత్య లకు అలవాటుపడ్డారు. మొదట చైన్ స్నాచింగ్తో మొదలైన వారి నేర ప్రవృత్తి హత్య చేసే దాకా వెళ్లింది. గత సెప్టెంబర్ 29న సంగారెడ్డి జిల్లాలో హైవేపై మూడు వరుస దాడి దోపిడీలు జరిగాయి. ఇందులో కత్తిపోటుకు గురై ఓ లారీ డ్రైవర్ మృత్యు వాతపడ్డాడు. ఈ కేసును సవాలు గా తీసుకు న్న సంగారెడ్డి పోలీసులు 48 గంటల్లోనే ఛేదించారు. కేసు వివరాలను సంగారెడ్డి జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ మీడియాకు వెల్లడించారు. జల్సా లకు డబ్బులు సరిపోక హైవే రోడ్లను టార్గెట్ చేసుకొని దారిదోపిడీలు, దొంగతనా లకు పాల్పడే వారు. ఈ నేపథ్యంలో నిందితులు గత నెల 29న అర్ధరాత్రి ఒకే బైక్పై సంగారెడ్డి నుంచి జహీరాబాద్ వైపు ముంబై రోడ్ పైన వెళ్తూ మొదట పటాన్చెరు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బ్రిడ్జి కింద ఆగి ఉన్న లారీల వద్దకు వెళ్లి డ్రైవరు. క్లీనర్లను కత్తితో బెదిరించి రూ.25 వేలు, సెల్ఫోన్ లాక్కొని వెళ్లిపోయారు. అక్కడి నుంచి కొండాపూర్ మండలం మల్కాపూర్ చౌరస్తా వద్ద హైవేపై ఆగి ఉన్న లారీ డ్రైవర్ మహమ్మద్ ఆషమ్ అలియాస్ ఆసిఫ్ను కత్తితో పొడిచి పారిపోయారు. అక్కడ నుం చి రుద్రారం పరిధిలో ఉన్న ప్యాలస్ హోటల్ వద్ద ఆగి ఉన్న లారీ వద్దకు వెళ్లి డ్రైవర్ నుంచి రూ.5 వేలు. సెల్ఫోన్ ఎత్తుకెళ్లారు. ఈ కేసులో నిందితుల వద్ద నుంచి ఒక బైక్, రూ.18.800లు, మూడు సెల్ఫోన్లు, ఒక కత్తి. చేతి కడియం స్వాధీనం.. చేసుకుని.. వారిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు ఎస్పీ వివరించారు..

### జైలుకు వెళ్లొచ్చిన మారని నిందితుల తీరు

హైదరాబాద్లోని ఎర్రగడ్డ, మల్కాజిగిరి ప్రాంతాల కు చెందిన తిల్ పిత్యా విజయ్ సింగ్ (20), ఈశ్వర్ సింగ్ (21) మరో మైనర్ బాలుడు ముగ్గురు ఓ వెల్డింగ్ షాప్లో పనిచేసేవారు. అయితే గతంలో మాదాపూర్ పోలీస్ పరిధిలో ఒక హత్య కేసులో జైలుకు వెళ్లి వచ్చారు. జల్సాలకు డబ్బులు సరిపోక హైదరాబాద్ చుట్టూ పక్కల ఉన్న హైవే రోడ్ల పక్కన నిర్మానుష్య ప్రదేశాలలో ఏదైనా దోపిడీ, దొంగతనాలు చేసి, సులభంగా డబ్బు సంపాదించాలని నిర్ణయించు కున్నారు. ఈ నేపథ్యంలో ముగ్గురు నిందితులు కలిసి ఒకే బైక్ పై సంగారెడ్డి నుంచి జహీరాబాద్ వైపు ముంబై రోడ్ పైన వస్తూ గత నెల 29న రాత్రి 12:30 గంటల ప్రాంతంలో మొదటగా పటాన్చెరు దగ్గర ఔటర్ రింగ్ రోడ్డు వద్ద బ్రిడ్జి కింద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీల వద్దకు వెళ్ళి డ్రైవరు, క్లీనర్ లను కత్తితో బెదిరించి రూ. 25 వేలు, ఒక సెల్ ఫోన్ను లాక్కొని వెళ్ళిపోయారు. అక్కడి నుంచి అదే రాత్రి 01:40 గంటల సమయంలో కొండాపూర్ మండలం మల్కాపూర్ చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీ వద్దకు వెళ్ళి లారీ డ్రైవర్ అయిన మహమ్మద్ ఆషమ్ అలియాస్ ఆసిఫ్ను డబ్బులు ఇవ్వమని కత్తితో బెదిరించి కొట్టి, కత్తితో పొడిచి పారిపోయారు. ఈ ఘటనలో లారీ డ్రైవర్ వారి నుంచి తప్పించుకునే క్రమంలో అదే లారీని నడుపుకుంటూ కొద్ది దూరం వెళ్ళాడు. అనంతరం చికిత్స పొందుతూ అతడు మృతి చెందాడు. అంతటితో ఆగకుండా నిందితులు రుద్రారం పరిధిలో ఉన్న ప్యాలెస్ హోటల్ వద్ద 2:15 గంటల సమయంలో రోడ్డు పక్కన ఆగి ఉన్న లారీ వద్దకు వెళ్ళి కత్తితో బెదిరించి అక్కడి లారీ డ్రైవర్ నుంచి రూ.5 వేలు, ఒక సెల్ ఫోన్ దొంగిలించుకొని పారిపోయారు.

### –48 గంటల్లో ముగ్గురు నిందితుల అరెస్టు రిమాండ్

వెల్డింగ్ షాప్లో పని చేసే ముగ్గురు కుర్రాళ్లు జల్సాల కోసం అలవాటుపడ్డారు. మొదట చైన్ స్నాచింగ్తో మొదలైన వారి నేర ప్రవృత్తి, డబ్బుల కోసం కత్తులతో పొడిచి హత్య చేసే దాకా వెళ్ళింది. గత సెప్టెంబర్ 29న సంగారెడ్డి జిల్లాలో హైవేపై మూడు వరుస దాడి దోపిడీలు జరిగాయి. ఇందులో కత్తి గాయాలకు గురై ఓ లారీ డ్రైవర్ మృత్యువాతపడ్డాడు. అయితే ఈ కేసును సవాలుగా తీసుకున్న సంగారెడ్డి జిల్లా పోలీసులు 48 గంటల్లోనే ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు.



### –పోలీసు అధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

ఈ కేసులో నిందితులను సంగారెడ్డి జిల్లా పోలీసులు 48 గంటల్లో పట్టుకుని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. కేసును ఛేదించడంలో కీలకంగా వ్యవహరించిన కొండాపూర్ సీఐ సుమన్ కుమార్, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ రాజు, కొండాపూర్ ఎస్సై సోమేశ్వరీలను జిల్లా ఎస్పీ పంకజ్ ప్రత్యేకంగా అభినందించారు. నిందితుల వద్ద నుంచి ఒక బైక్, రూ.18,800లు, మూడు సెల్ ఫోన్లు, ఒక కత్తి, చేతి కడియం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వివరించారు.

# అప్పుల ఊబిలో ఖద్దరు నేతలు

- హోదా కోసం పోరాటం-ఆస్తుల తాకట్టు..
- గతంలో ప్రజాసేవే లక్ష్యం అనే నినాదం ఉండేది..
- గ్రామ చావిడి ల వద్ద, చాయ్ దుకాణాలలో ఎన్నికల చర్చలు..

**సంగారెడ్డి జిల్లా, హత్నూర మండల పరిధిలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు ప్రస్తుతం గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు చర్చనీయాంశంగా మారాయి. స్థానిక ఎన్నికల సమయం దగ్గర పడుతుండటంతో ప్రతి నేత తనకంటూ హోదా సాధించేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేస్తూ, ఓటర్ల అంచనాలు తీర్చేందుకు మరింతగా ఆర్థిక భారాన్ని మోస్తున్నారు.** హత్నూర,అక్టోబర్ 03 (సిరి న్యూస్)



### ఓటర్ల అంచనాలు – నేతల అప్పులు

ఈనాటి రాజకీయాల్లో ఓటరు ఒకవైపు అభివృద్ధి, సమస్యల పరిష్కారం కోరుతుంటే, మరోవైపు ఎన్నికల సమయంలో నోట్ల వర్షం, విందులు, మద్యం వంటి ఆశలు పెట్టుకుంటారు. దీనికోసం స్థానిక ఖద్దరు నేతలు అప్పులు చేసి ఓటర్లను ఆకర్షించాలనే పరిస్థితి నెలకొంది.

గ్రామ స్థాయిలో సర్పంచ్, వార్డు సభ్యుడు, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి పదవులకే లక్షల రూపాయల ఖర్చులు అవసరమవుతున్నాయి. రాజకీయ భవిష్యత్తు కోసం, హోదా కోసం పెద్ద ఎత్తున అప్పులు చేసి ఆస్తులు అమ్ముకునే వరకు వెళ్తున్న నేతలు కష్టాల్లో కూరుకుపోతున్నారు.

### హోదా కోసం త్యాగాలు—నేతల వేదన

సాధారణ ఉద్యోగం లేదా వ్యాపారం చేసే వ్యక్తి రాజకీయాల్లోకి అడుగుపెడితే, మొదటి నుంచే తన సొంత సంపాదనను ఖర్చు పెట్టుకోవాల్సి వస్తోంది. రాజకీయాల్లో కొనసాగాలంటే, తాను పోటీ చేయకపోయినా కూడా పార్టీ కార్యకలాపాలు నిర్వహించేందుకు ఆర్థిక సహాయం చేయాల్సిందే.

ఈక్రమంలో కొంతమంది నేతలు క్రమంగా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. ఆస్తులు అమ్ముకోవడం, బంగారం తాకట్టుపెట్టడం, బ్యాంకులు, ప్రైవేట్ ఫైనాన్సుల వద్ద రుణాలు తీసుకోవడం వంటి పరిస్థితులు రోజురోజుకీ పెరుగుతున్నాయి.

### విలువలు పడిపోతున్న రాజకీయాలు

ఒకప్పుడు ప్రజాసేవ ప్రధాన ఉద్దేశ్యంగా రాజకీయాల్లోకి వచ్చిన వారు, నేడు హోదా, అధికారం, ఆర్థిక లాభాల కోసం రాజకీయ రంగంలోకి దిగుతున్నారు. ఆర్థిక ప్రలోభాలు లేకుండా ఓటు వేయని ఓటర్ల మనస్తత్వం కూడా నేతల విలువలను పడిపోసేలా చేస్తోంది. దాంతో "సేవ" అనే పదం క్రమంగా "వ్యాపారం"గా మారిపోతోంది.

స్థానిక స్థాయిలో గ్రామ సర్పంచ్ పదవి కోసం కూడా కోట్లు ఖర్చు చేస్తున్న ఉదాహరణలు చర్చనీయాంశమవుతున్నాయి. ఫలితంగా ఎన్నికల తర్వాత అభివృద్ధి పనుల కంటే అప్పులు తీర్చుకోవడమే నేతలకు ప్రధాన సమస్యగా మారిపోతోంది.

### స్థానిక ఎన్నికలపై జోరందుకున్న చర్చలు

ఇకపై జరగనున్న స్థానిక ఎన్నికలపై ఇప్పటికే జోరందుకున్న చర్చలు గ్రామాల్లో, చాయ్ దుకాణాల్లో, రైతు బజార్లలో ప్రధానంగా వినిపిస్తున్నాయి. ఎవరు పోటీ చేయబోతున్నారు? ఎవరు గెలిచే అవకాశాలు ఉన్నాయో అనే చర్చలు సర్వసాధారణంగా మారాయి. ఈక్రమంలో నాయకులు హోదా కోసం సైలెంట్గా తమ వ్యూహాలను సిద్ధం చేసుకుంటూ, ఓటర్ల మన్ననలు పొందేందుకు కొత్త రకాల పద్ధతులు అన్వేషిస్తున్నారు.

### ముగింపు

ఓటర్ల అంచనాలు - నాయకుల కష్టాలు అనే ఈ రాజకీయ వాస్తవం ఎప్పటికీ కొనసాగుతుందా? లేక ప్రజాసేవే ప్రధాన లక్ష్యమని గుర్తుచేసే పరిస్థితులు వస్తాయా అనేది చూడాలి. కానీ ప్రస్తుతం మాత్రం అప్పుల ఊబిలో కూరుకుపోతూ, ఆస్తులు అమ్ముకుంటూ హోదా కోసం పోరాడుతున్న ఖద్దరు నేతల వేదన చర్చనీయాంశంగా మారింది.

**నేటి నేతల దుస్థితిపై ప్రత్యేక కథనంపై (సిరి న్యూస్) మొహమ్మద్ జావేద్**

# బీఆర్ఎస్ జండా ఎగరేయాలి

- మూడు గ్రామ పంచాయతీల్లో మన సత్తా చాటాలి
- నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి



**నర్సాపూర్, సిరి న్యూస్ :** నర్సాపూర్ నియోజకవర్గంలోని పరికిబండా, పోతారం, గౌతజి గూడెం గ్రామ పంచాయతీలు మనోహరాబాద్ మండలంలో చేర్చారు. ఈ మూడు గ్రామ పంచాయతీలలో సర్పంచులు, ఒక ఎంపీటీసీ స్థానాన్ని గెలుపొంది టిఆర్ఎస్ జండా ఎగరేయాలని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి నాయకులకు సూచించారు. శుక్రవారం ఆమె నివాసంలో పరికిబండ తాజా మాజీ సర్పంచ్ పూర్ అర్జున్, పరికిపండా తాజా మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు, మాజీ ఉపసర్పంచ్ రేణు కుమార్, నాయకుడు శేఖర్ గౌడ్ లు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్ర గౌడ్ తో కలిసి ఆమెను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మర్చిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిన విధానాన్ని ప్రజలకు తెలియజేసి టిఆర్ఎస్ అభ్యర్థుల గెలుపుకు కృషి చేయాలని ఆమె నాయకులకు సూచించారు.

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతలక్ష్మారెడ్డిని కలిసిన తుక్కాపూర్ నాయకులు



**కౌల్చారం అక్టోబర్ 3( సిరి న్యూస్)** కౌల్చారం మండల పరిధిలోని గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నీళ్ళు పార్టీకి చెందిన ముఖ్య నాయకులు కార్యకర్తలు శుక్రవారం నాడు మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దొడ్ల ఆంజనేయులు ఆధ్వర్యంలో గోమారంలోని సునీత లక్ష్మారెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లోకల్ బాడీ జడ్పిటిసి ఎంపీపీ ఎన్నికల షెడ్యూల్ వాడడంతో యూత్ ఐకాన్ రవితేజ రెడ్డి ఆధ్వర్యంలో కౌల్చారం మండలంలో జడ్పిటిసి తో పాటు ఎక్కువ ఎంపీటీసీ స్థానాలు గెలుస్తామని భీమా వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులో ఐలి శ్రీనివాస్ శేఖర్ దుర్గేష్ బిక్షపతి బగయ్య శ్రీకాంత్ సిద్ధప్ప దత్తు రావు బిక్షపతి మల్లేశం విశ్వపతి రవీందర్ తదితరులు పాల్గొన్నారు

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ని కలిసిన కౌల్చారం టిఆర్ఎస్ పార్టీ నాయకులు

**కౌల్చారం అక్టోబర్ 3 (సిరి న్యూస్ )**మండల కేంద్రమైన కౌల్చారం గ్రామానికి చెందిన సీనియర్ టిఆర్ఎస్ పార్టీ నాయ పాశంకులు ముత్యం ప్రవీణ్ కుమార్ గుప్త ఆధ్వర్యంలో దసరా పండగను పురస్కరించుకొని శుక్రవారం నాడు గోమారంలోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కౌల్చారం మండలంలో జడ్పిటిసి తో పాటు ఎంపీటీసీ స్థానాలు ఎక్కువ సంఖ్యలు గెలిచి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డికి బహుమానంగా ఇస్తామని హామీని ఇచ్చారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు సక్రమంగా అమలు చేయలేదని విమర్శించారు స్థానిక ఎన్నికల సమరంలో భారతీయ రాష్ట్ర సమితి సత్తా చూపిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కరెంటు ఉమాదేవి రాజా గౌడ్ గ్యాస్ కృష్ణ మాజీ ఉప సర్పంచ్ చెన్నయ్య పాంద్ర వెంకటేశం చౌరి గారి చిన్న రాములు సత్యనారాయణ కడీల భాస్కర్ సహకార సంఘం చైర్మన్ నాగూరి మనోహర్ ఆసన్న గారి కిష్టయ్య నాగయ్య సారా సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు



# ఊపందుకున్న పల్లె రాజకీయాలు

- బలమైన అభ్యర్థుల వేటలో ప్రధాన పార్టీలు
- టికెట్ల కోసం పార్టీ ముఖ్య నేతల చుట్టూ ఆశావాహుల చెక్కర్లు
- గెలిచేసత్తా ఉన్న నేతలకే టికెట్లు
- ఆశావాహుల చరిత్ర పరిశీలనలో పలు పార్టీల నేతలు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలనే యోచనలో బిఆర్ఎస్ పార్టీ
- అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ పార్టీ వైపల్యం

**మెదక్, రూరల్ సెప్టెంబర్ 3, (సిరి న్యూస్):** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో మెదక్ జిల్లాలోని గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. బతుకమ్మ ,దసరా, పండుగల వేళ ఎన్నికల షెడ్యూల్ విడుదల కావడంతో పల్లెల్లో పోటీలో ఉండాలనుకున్న నేతలు పండగను ఆసరాగా చేసుకొని ఓటర్లను ప్రసన్నం చేసుకోవడానికి ప్రయత్నాలు మొదలుపెట్టారు. కొన్ని గ్రామాల్లో దసరా పండగను ఆసరా చేసుకుని ఓటర్లకు విందులు ఏర్పాటు చేసి వారిని మచ్చిక చేసుకునే ప్రయత్నం చేశారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,సర్పంచ్, ఎన్నికల తేదీలను జిల్లా అధికారులు ప్రకటించడంతో, పాటు రిజర్వేషన్లు జారీ చేయడంతో, పోటీ కోసం ద్వితీయ శ్రేణి నాయకులు తహతహలాడుతున్నారు, గ్రామ పంచాయతీలో పోటీ చేసే అభ్యర్థుల కోసం ప్రధాన పార్టీలు అన్వేషణ మొదలుపెట్టగా, ప్రజల మధ్య పలుకుబడితోపాటు, ఆర్థికంగా బలంగా ఉన్న నేతలను ఎంపిక చేసి ఎన్నికల బరిలో దింపేలా కసరత్తు చేస్తున్నారు. గెలుపు గుర్రాలకే టికెట్లు కేటాయిస్తామని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీలు సంకేతాలను అందిస్తున్నాయి. ఇకపోతే గత ఏడాదిన్నర కాలంగా పోటీ కోసం వేచి చూస్తున్న ఆశావాహులు అందరూ నియోజకవర్గ ఇన్చార్జులు, ఎమ్మెల్యేల, వద్దకు వెళ్లి తమకు టికెట్లు కేటాయించాలని వేడుకుంటున్నారు. మరోవైపు ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో స్థానిక ఎన్నికల నిర్వహణపై అధికారులు ప్రత్యేక నిగా పెట్టారు. రిజర్వేషన్ల కారణంగా కొన్ని గ్రామాల్లో పోటీ చేయాలనుకున్న అభ్యర్థులు నిరాశకు గురయ్యారు.

### 9 నుంచే నామినేషన్ల ప్రక్రియ షురూ

స్థానిక సమరానికి ప్రధాన పార్టీలు సిద్ధమవుతుంటే, నెలరోజుల పాటు జరిగే ఎన్నికల ప్రక్రియ కోసం అధికార యంత్రాంగం అంతా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో పాటు ఎన్నికల కోడ్ నిబంధనలపై దృష్టి సారించారు. తొలివిడతగా ఎంపీటీసీ, జెడ్పీటీసీ ,ఎలక్షన్లు జరిగానున్న నేపథ్యంలో, అక్టోబర్ 3 నుంచి నామినేషన్ల ప్రక్రియ స్వీకరణ ప్రారంభం కానుంది, తొలి విడత నామినేషన్ల స్వీకరణ గడవు 11వ తేదీ కాగా 23వ తేదీన తొలి విడతగా పోలింగ్ నిర్వహించనున్నారు. ఓట్ల లెక్కింపు నవంబర్ 11న నిర్వహిస్తారు. రెండో విడత నామినేషన్లు అక్టోబర్ 13 నుంచి 15 వరకు స్వీకరిస్తారు. ఎన్నికలు 27వ తేదీన నిర్వహించనున్నారు. మొదటి విడత గ్రామపంచాయతీ ఎన్నికలు 4వ తేదీన నిర్వహిస్తుండగా, అక్టోబర్ 21 నుండి 23 వరకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగిస్తారు. రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా, అక్టోబర్ 25 నుండి నామినేషన్లు అక్టోబర్ స్వీకరించి 27వ తేదీ వరకు గడువు విధించారు. నవంబర్ 8న ఎన్నికలు నిర్వహించి అదే రోజున ఫలితాలు వెల్లడిస్తారు. ఎంపీటీసీ జెడ్పీటీసీ ఎలక్షన్లు పార్టీ పరంగా సర్పంచ్ వార్డు స్థాయి ఎన్నికలు పార్టీ రహితంగా నిర్వహిస్తుండడంతో, అన్ని పార్టీలు ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుంటున్నాయి. వరుసగా వచ్చి పడ్డ స్థానిక ఎన్నికల్లో,అభ్యర్థుల ఎంపిక



కూడా పార్టీలకు అగ్ని పరీక్ష గా మారాయి. బిఆర్ఎస్ పార్టీ స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటి అసెంబ్లీ ఎలక్షన్లో ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరాలని యోచిస్తుంది. బిజెపి పార్టీ మోడీ చెరిస్మాను ఉపయోగించుకొని మెజార్టీ స్థానాలు గెలుపొందాలనే యోచనలో ఉంది. కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్లలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని, రైతుబంధు తో పాటు రుణమాఫీ, ఉచిత కరెంటు, ఉచిత బస్సు ప్రయాణం, ఇందిరమ్మ ఇల్లు, అమలు చేయడం వల్ల ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు మాకే కట్టబెడతారనే ధీమాలో ఉన్నారు.అన్ని పార్టీలు కూడా ప్రజల నాడి ఎలా ఉందో స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలిసిపోతుందని ఆత్రుతతో ఎదురుచూస్తున్నాయి.

# రైతుల పంట నష్టంపై ఆరా



- సుదర్శన్ రెడ్డిని కలిసిన మెదక్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు ప్రతాప్ రెడ్డి

**మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** మెదక్ ఉమ్మడి జిల్లా లో బారీ వర్షాలకు రైతులు సాగుచేసిన పంటల నష్టంపై సుప్రీంకోర్ట్ మాజీ న్యాయమూర్తి ఇండియా కూటమి ఉప రాష్ట్రపతి అభ్యర్థి బి, సుదర్శన్ రెడ్డి ఆరా తీశారు.మెదక్ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు,ఉమ్మడి జిల్లా న్యాయవాదుల జేఏసీ మాజీ అధ్యక్షులు వి.ప్రతాప్ రెడ్డి,రిటైర్డ్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి నీ కలసి మాట్లాడారు. మెదక్ తో జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మెదక్ డిగ్రీ కళాశాలలో గతం లో ఏర్పాటు చేసిన వర్క్ షాప్,మెదక్ జిల్లా కు అదనపు జిల్లా జడ్జి కోర్టు మంజూరులో ముఖ్య పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేసుకున్నారు.సుదర్శన్ రెడ్డి న్యాయవాదులకు నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమ వివరాలను,మెదక్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గతంలో నిర్వహించిన సెమినార్ వివరాలను సుదర్శన్ రెడ్డి గుర్తు చేసినట్లు ప్రతాప్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సంక్షేమ పథకాలు, స్థానిక సంస్థలు ఎన్నికల నిర్వహణ, తదితరాంశాలపై చర్చించినట్లు ప్రతాపరెడ్డి తెలిపారు. ముఖ్యంగా పంట నష్టపోయిన రైతులకు సంబంధించి దెబ్బతిన్న వరి,మొక్కజొన్న,అంతర్ వాణిజ్య పంటలకు సంబంధించి చర్చించినట్లు ప్రతాపరెడ్డి మీడియా తో వివరించారు. ఏడుపాయల దుర్గామాత ఆలయం జలదిగ్బంధం పై ఆరాతీశారు.గతం లో వర్షాలు కురిసిన ఇంత నష్టం ఎప్పుడు జరగలేదని న్యాయవాది ప్రతాప్ రెడ్డి,జస్టిస్ సుదర్శన్ రెడ్డి కి వివరించారు.అనంతరం దసరా పండుగ సందర్భంగా తనను కలసిన న్యాయవాదులు,సుదర్శన్ రెడ్డి పరస్పర శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

# యువ రైతు ఆత్మహత్య యత్నం

- పరిస్థితి విషమమం
- హైదరాబాద్ కు తరలింపు



**మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్):** తన ఇంటికి వెళ్లడానికి దారి ఇవ్వకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఓ రైతు శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యయత్నానికి పాల్పడిన సంఘటన హవెళి ఘనపూర్ మండల పరిధిలోని వాడి గ్రామలో చోటు చేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం...గుడుపల్లి సుభాష్ రెడ్డి అనే వ్యక్తి తమ ఉమ్మడి కుటుంబం విడిపోగా తన ఇంటికి దారి వదలాలని గత ఐదారు సంవత్సరాల కోరుతూ పలుమార్లు గ్రామస్తుల సమక్షంలో పంచాయితీ నిరహించారు. పెద్దలు చెప్పినప్పటికి దారి వదలకపోవడంతో ప్రజావాణిలో కలెక్టర్ కు, పంచాయతీ శాఖ అధికారికి, మెదక్ డిఎస్పి, రూరల్ సిఐ కి అనేక సార్లు పిర్యాదు చేసినా ఫలితం దక్కలేదు. రెండు నెలల క్రితం నేరుగా జిల్లా పంచాయతీ శాఖ అధికారి సర్వే కోసం వెళ్లగా గ్రామస్తులు సమస్యలు పరిష్కరించుకుంటామని అధికారికి తెలిపారని, కానీ ఇంతవరకు తనకు దారి సమస్య పరిష్కారం కాకపోవడంతో తీవ్ర మనస్థాపానికి గురై సుభాష్ రెడ్డి శుక్రవారం పురుగుల మందు తాగి ఆత్మహత్యాయాత్యానికి పాలపడ్డట్లు కుటుంబ సభ్యులు తెలియజేశారు. విషయం తెలుసుకున్న గ్రామస్తులు వెంటనే చికిత్స నిమిత్తం సుభాష్ రెడ్డిని మెదక్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం గాంధీ హాస్పిటల్ కు తరలించారు.

# ప్రమాదవశాత్తూ యువకుడు మృతి



**మెదక్ రూరల్ అక్టోబర్ 3, (సిరి న్యూస్) :** ప్రమాదవశాత్తూ నీట మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన పాపన్నపేట మండల పరిధిలోని అమ్రియా తండాలో శుక్రవారం చోటు చేసుకుంది.పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం.గిరిజన తండాకు చెందిన లునావత్ చందర్(36) వ్యవసాయంతో పాటు కూలీ పనులు చేసుకుంటూ జీవనం చేస్తున్నాడు.గురువారం ఉదయం చేపలు పట్టేందుకు పాతలింగాయిపల్లి శివారులో ఉన్న పెద్ద చెరువు వద్దకు వెళ్లి చేపల కోసం వల వేసి ఇంటికి వచ్చాడు.మళ్లీ సాయంత్రం చెరువు వద్దకు వెళ్లి వలలో చేపలు పట్టే క్రమంలో ప్రమాదవశాత్తూ నీట మునిగిపోయాడు.అక్కడే ఉన్న వారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారు.చెరువులో గాలించగా ఆచూకీ లభించలేదు.అప్పటికే రాత్రి కావడంతో శుక్రవారం గాలించగా మృతదేహం లభ్యమైంది.మృతుడి భార్య బుజ్జీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తిచేయండి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- మహిళా శక్తి భవన నిర్మాణ పనులు వేగం పెంచాలి
- తాత్కాలిక మరమత్తు పనులు, మహిళా శక్తి భవన నిర్మాణ పనుల పరిశీలనలో కలెక్టర్ వెల్లడి



**మెదక్ రూరల్ అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** మెదక్ నుండి ముక్త భూపతిపూర్ వెళ్లే తాత్కాలిక బ్రిడ్జి రోడ్డు నిర్మాణాన్ని ,మహిళా శక్తి భవనం నిర్మాణ పనులు శుక్రవారం కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.వర్షాలు వరదలు తాకిడికి గతంలో మెదక్ ముక్త భూపతిపూర్ బ్రిడ్జి భారీగా దెబ్బతిన్న దానిని తాత్కాలిక మరమ్మతులు చేపట్టడం జరిగిందని, వాటిని పరిశీలించి పనులు తొందరగా పూర్తి చేయాలని ఆదేశించామని చెప్పారు. అలాగే మహిళా శక్తి భవనం నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని ఆదేశించామని వివరించారు.

# అర్బన్ పీహెచ్‌సీని ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్





**మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చికిత్స కోసం వచ్చే పేషెంట్లకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు.గురువారం మెదక్ జిల్లా కేంద్రంలో గాంధీనగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది హాజరు పట్టిక, మందుల స్టాక్ రిజిస్టర్, ఒపి రిజిస్టర్ , పరిశీలిస్తూ వైద్య సేవలు అందిస్తున్న తీరును కలెక్టర్ ఆరా తీశారు. పేషెంట్లతో మాట్లాడి ఏ విధంగా వైద్య సేవలు అందిస్తున్నారు...? అన్ని వసతులు సక్రమంగా ఉన్నాయా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా ఆరోగ్య కేంద్రం పరిధిలో మందులు అన్నీ అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, . ఆరోగ్య కేంద్రానికి వచ్చిన పేషెంట్లకు మెరుగైన, నాణ్యమైన వైద్య సదుపాయాలు అందించాలని కలెక్టర్ సూచించారు. తనిఖీలో కలెక్టర్ వెంట జ ఆరోగ్య కేంద్రం వైద్యులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

**మనోహరాబాద్, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** దసరా పండుగ కోసం ఇంటికి వస్తున్న యువకుడు రోడ్డు ప్రమాదానిక గురయ్యాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన మండలంలోని పోతారం గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన అజయ్ రెడ్డి 23 మేడ్చల్లో నివాసం ఉంటున్నాడు. దసరా పండుగ సందర్భంగా గురువారం రాత్రి బైక్ పై స్వగ్రామానికి వస్తుండగా మార్గమధ్యమైన అక్వెల్లి వద్ద రోడ్డు ప్రమాణానికి గురయ్యాడు. తలకు తీవ్ర గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. యువకుని మృతి పట్ల గ్రామంలో, అతని కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. తల్లిదండ్రుల రోదనలు పలువురిని కంటతడి పెట్టాయి.

## ప్రతిఒక్కరూ మహాత్మాగాంధీ అడుగుజాడల్లో నడవాలి



• జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్): మహాత్మాగాంధీ జీవన విధానం ప్రతి ఒక్కరికి ఆదర్శమని, వారి అడుగు జాడల్లో నడవడమే మహాత్మునికి ఇచ్చే అసలైన నివాళి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.సోమవారం జిల్లా కేంద్రంలోని రాందాస్ చౌరస్తాలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పుర స్కరించుకుని అదనపు కలెక్టర్ నగేష్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి ఇతర శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గాంధీ తన జీవితంలో జరిగిన అనుభవాలను తెలుపుతూ సత్య శోధన, సత్యంతో నా ప్రయోగాలు అనే ఆటోబయోగ్రఫీ పుస్తకాన్ని రచించారని, జీవితాంతం సత్యం, అహింస మార్గంలో గాంధీ గడిపారని అన్నారు. మహాత్మా గాంధీ జీవితం నుంచి మనమంతా ప్రేరణ పొందాలని, వారి ఆశయాలను పాటించాలని అన్నారు. గాంధీజీ జీవనాన్ని పరిశీలిస్తే మనం ఎలా ఉండాలో, ఉండకూడదు తెలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దుర్గాదేవికి ఎంపీ రఘునందన్ రావు పూజలు



మనోహరాబాద్, అక్టోబర్ 3 (సిరి న్యూస్) : మండల కేంద్రమైన మనోహ రాబాద్ లో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా నెలకొల్పిన దుర్గాదేవిని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దుర్గాదేవి దీవెనలతో ప్రజలంతా సుఖసం తోషాలతో ఉండాలని ఆయన వేడుకున్నారు. ఎంపీ వెంట బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షులు వల్లాస్ రాధా మల్లేష్, రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు నత్తి మల్లేష్ ముదిరాజ్, నాయకులు అజయ్, నాగరాజు, శ్రీకాంత్, అరికల బాలకృష్ణ, దుర్గామాత దీక్ష తీసుకున్న మాతలు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



### గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తి

మెదక్ ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) : గాంధీ మార్గమే సమాజానికి స్ఫూర్తి అని బిఆర్ఎస్ నేతలు కొనియాడా రు. జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గురువారం మెదక్ జిల్లా బీఆర్ఎస్ కార్యాలయంలో మహాత్మా గాం ధీ చిత్ర పటానికి,రాందాస్ చౌరస్తా లో గాంధీ విగ్రహానికి ఘనంగా నివాళుల ర్పించిన మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ లు ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్, బట్టి. జగపతి లు నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సత్యం, అహింస, సత్యాగ్రహమే ఆయుధాలుగా స్వాతంత్ర్య ఉద్యమాన్ని తనదైన శైలిలో ముందుండి నడిపించిన స్వాతంత్ర్యోద్యమ నాయకుడు మహాత్మా గాంధీ గారు శాంతి, సత్యమే ధ్యేయంగా గాంధీజీ పనిచేశారని పేర్కొ న్నారు. గాంధీజీ ఆశయాల సాధనకు నేటి సమాజం కృషి చేయాలన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆకిరెడ్డి గారి కృష్ణారెడ్డి, పట్టణ పార్టీ కన్వీ నర్ మామిళ్ల ఆంజనేయులు, కో కన్వీనర్ లు గడ్డమీద కృష్ణ గౌడ్, లింగా రెడ్డి, తాజా మాజీ కౌన్సిలర్లు ఆర్కే శ్రీనివాస్,వంజరీ జయరాజ్ మాయా మల్లేశం,నాయకులు ఏనుగుల రాజు ,దయర శేఖర్ మేడిశెట్టి శంకర్ ,మహమ్మద్ హుస్సేన్, మోహన్ నాయక్ , కసాపురం కిరణ్, అరుణ్ , భువన్ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాత్మా గాంధీ జయంతి



మెదక్ రూరల్, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :మెదక్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు, గాంధీ చిత్రప టానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు నేటికీ సమాజానికి మార్గద ర్శకంగా నిలుస్తున్నాయని అన్నారు. స్వాతంత్ర్యం సాధనలో గాంధీజీ చేసిన త్యాగాలు మరువలేనివని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడం ద్వారా మాత్రమే నిజమైన గౌరవం ఇవ్వగలమని పేర్కొన్నారు. దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ నిస్వార్థంగా సేవ చేయాలని, గాంధీజీ స్ఫూర్తిని అనుసరించి కర్తవ్యనిర్వ హణలో ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. గాంధీజీ జీవితం అన్ని తరాలకూ స్ఫూర్తిదాయకమని, ఆయన సూత్రాలను కొనసాగించడం మనందరి బాధ్యత అని ఎస్పీ కొనియాడారు. ఈ కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్ , ఆర్ఐ శైలెందర్, ఎస్సై లు, సిబ్బంది పాల్గొన్నారు.

## గాంధీ జయంతి నాడే గాంధీజీ విగ్రహం ధ్వంసం



వెల్దుర్తి అక్టోబర్ 3 (సిరి న్యూస్) : వెల్దుర్తి మండలం యశ్వంతరావు పేట్ గ్రామంలో గురువారం నాడు గుర్తు తెలియని వ్యక్తులు గాంధీ విగ్రహాన్ని ధ్వంసం చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. అదే రోజు గాంధీ జయంతి కావడం అలాగే ఒక జాతీయ పార్టీకి చెందిన నాయకులు విగ్రహాన్ని ధ్వంసం చేయడం ఏంటని గ్రామస్తులు ఆగ్రహిస్తున్నారు. గ్రామస్తుల ద్వారా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు చేపడతామని, అలాగే ధ్వంసం వద్దనే ఇంకో విగ్రహాన్ని ఏర్పాటు చేయిస్తామని, గ్రామస్తులకు తెలిపారు. ఇట్టి విషయంలో ఒక జాతీయ పార్టీ చెందిన నాయకులు కలగజేసుకొని విషయం బయటకు రాకుండా అదే రోజు సాయంత్రం ధ్వంసమైన విగ్రహ స్థానంలో,మరి ఒక విగ్రహాన్ని ఏర్పాటు చేసి పూల మాలలతో సత్కరించారు. విగ్రహం ధ్వంసం చేసిన వారిని తొందర్లోనే పట్టుకొని కేసు నమోదు చేస్తామని వెల్దుర్తి మండల పోలీసులు తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలి



• గజ్వేల్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి వంటేరు ప్రతాపరెడ్డి

మనోహరాబాద్, అక్టోబర్ 3 (సిరి న్యూస్): కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు క్లుప్తంగా వివరించాలని మనోహరాబాద్ మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులకు గజ్వేల్ నియో జకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి వంటేరు ప్రతాపరెడ్డి సూచించారు. శుక్రవారం గజ్వేల్ లో పార్టీ నిర్వహించిన సమావేశంలో మనో హరాబాద్ మండల నాయకులు పాల్గొన్నారు. త్వరలో జరిగే జడ్పిటిసి, ఎంపిటిసీలు, సర్పంచుల ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను అత్యధికంగా గెలిపిం చుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మర్చిపోయిన కాంగ్రెస్ ప్రభుత్వంపై, వైఫల్యాలపై ప్రజలకు వివరిం చాలన్నారు. మెదక్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ స్థానం టిఆర్ఎస్ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. ఇందుకోసం మండలంలో జడ్పిటిసి అభ్యర్థిని అత్యధిక మెజారిటీతో గెలి పించుకోవాలన్నారు. ఎంపీపీ , సర్పంచులు పూర్తిస్థాయిలో గెలిపించుకొని టిఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. సంక్షేమ పథకాల పేరుతో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ప్రజలకు వివరించా లన్నారు. ఈ సమావేశంలో నాయకులు పురం రవికుమార్ ముదిరాజ్, పూల అర్జున్, రేణు కుమార్, శేఖర్ గౌడ్, గంట రాజు, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నల్ల పైపు అందజేత

▪ అభినందించిన కాలనీ వాసులు



కొడిపల్లి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) : మండల పరిధిలో రైలాపూర్ గ్రామంలో గ్రామ ప్రజలు కాలనీలో మిషన్ భగీరథ పైప్ లైన్ నిర్మాణం లేనందువలన నీటి ఇబ్బందులు పడుతుంటే కాంగ్రెస్ గ్రామ ఉపాధ్యక్షులు పోచాగౌడ్ నేనున్నామంటూ ముందుకు వచ్చి మిషన్ భగీరథ పైప్ లైన్ బెండల్ శుక్రవారం గ్రామానికి అందజేయటం జరిగింది. ఈ పైపైన్ తో గ్రామస్తులకు నీటి ఇబ్బందులు తీరుతుందని గ్రామస్తులు తెలియపరచారు ఈ సందర్భంగా కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు పోచాగౌడ్ మాట్లాడుతూ గ్రామంలో కొన్ని ఇళ్లలో మిషన్ భగీరథ నీటి ఇబ్బందున్న మాట వాస్తవమేనని దానికి పోచ గౌడ్ ముందుకు రావడం సంతోషకరమని తెలిపారు.. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు కుమ్మరి రాములు, మాదాసు శ్రీనివాస్ గౌడ్ , నాయిని సత్యం, వడ్ల బిక్షపతి, నవీన్ గౌడ్, చంద్ర రెడ్డి. చాకలి యాదయ్య, నవీన్ గౌడ్, కుమ్మరి రాజు, కమ్మరి సుధాకర్, బ్యాగరి ప్రభాకర్, కుమ్మరి సంపత్ బ్యాగరి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# అధిక ధరలకు మద్యం అమ్మకాలు



- సమయ పాలన పాటించని వైనం
- ఇష్టారీతిన వ్యవహరిస్తున్న కనకదుర్గ వైన్స్ యాజమాన్యం
- ప్రశ్నిస్తే దురుసుగా జవాబు




**నార్సింగి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** మద్యం దుకాణ దారులు ప్రభుత్వ నిబంధనలు తుంగ లో తొక్కి ఇష్టా రీతిన వ్యవహరించడం తో పేదల జేబులకు చిల్లు పడుతుంది. కూలీలు చేస్తూ, కాయా కష్టం చేస్తూ సంపాదించిన డబ్బులు మద్యం దుకాణదారులు దోచుకుంటున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉదయం 10 గం నుంచి రాత్రి 10 గం వరకు అమ్మకాలు జరపాల్సి ఉన్నా, తమకు అడిగే వారు ఎవరు అంటూ ఇష్టా రీతిన వ్యవహరిస్తున్నారు. నార్సింగి పట్టణ కేంద్రం లోని కనకదుర్గ వైన్స్ యాజమాన్యం చెప్పిందే మాట, ఆడిందే ఆటగా వ్యవహరిస్తూ ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉదయం 9 గం నుంచే మద్యాన్ని అక్రమంగా అధిక ధరలకు అమ్మకాలు చేస్తున్నారు. క్వార్టర్ మందు నిర్ణీత ధర కంటే రూ. 40 నుంచి రూ.50 ఎక్కువగా అమ్ముతూ గరీబోల్ల జేబు లను గుల్ల చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రాత్రి పది గంటలకే మద్యం దుకాణం మూయ వలసి ఉండగా, ఈ నెల 2 గురువారం న గాంధీ జయంతి తో పాటు దసరా పండుగ రావడం తో 1 న బుధవారం రాత్రి సుమారు 11:30 గం వరకు దుకాణం తెరిచి అమ్మకాలు సాగించారు. సమయం దాటినా దుకాణం తెరిచి ఉంచడం, మద్యం అమ్మకాలు సాగిస్తుండడం పట్ల పలువురు ప్రశ్నించగా, దుకాణ దారుడు "మా ఇష్టం, మీరు ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకోండి" అంటూ దురుసుగా వ్యవహరించారు. సమయం మించినా అమ్మకాలు కొనసాగిస్తుండడం, రోజు ఉదయం నిర్ణిత సమయం కన్నా ముందే అమ్మకాలు మొదలు పెట్టడం, ఇష్టా రీతిన ధర వసూలు చేయడం పట్ల పలువురు మండి పడుతున్నారు. ఈ తతంగం అంతా దాదాపు రోజూ జరుగుతున్నా సంభందిత ఎక్సైజ్ శాఖ అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరించడం పట్ల పలువురు విస్మయాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఈ తతంగం అంతా ఎక్సైజ్, పోలీసు అధికారులకు తెలిసినా, పట్టించుకోక పోవడానికి మామూళ్లు కారణమని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్, సంభందిత శాఖల ఉన్నత అధికారులు స్పందించి, తగు కఠిన చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. కనక దుర్గా వైన్స్ వ్యవహారం పై వివరణ కోసం రామాయంపేట ఎక్సైజ్ సీఐ ను ఫోన్ లో సంప్రదించడానికి ప్రయత్నించగా అందు బాటులోకి రాలేదు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు

- జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు
- జమ్మి పంచుతూ, ఆలింగనం చేసుకున్న ప్రజలు
- పాలపిట్టల పిట్టను దర్శించుకున్న ప్రజలు





**చేగుంట అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** చేగుంట మండల వ్యాప్తంగా దసరా సంబరాలు గ్రామ గ్రామాన అంబరాన్నంటాయి. షమీ పూజలు, రావణ దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కోరికలను జమ్మి చెట్టుకు సమర్పించుకున్నారు. జమ్మి పంచుతూ, ఆలింగణం ఒకరికొకరు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పాలపిట్టను దర్శించుకున్నారు, దుర్గమాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త బట్టలు ధరించి బాణాసంచాలు పేల్చి కుటుంబ సమేతంగా విజయదశమిని గడిపారు. ఆయుధ పూజలు నిర్వహించారు. . ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన దసరా సంబరాలు



- జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు
- జమ్మి పంచుతూ, ఆలింగణం చేసుకున్న ప్రజలు
- పాలపిట్టల పిట్టను దర్శించుకున్న ప్రజలు



**వెల్దుర్తి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** వెల్దుర్తి మండల వ్యాప్తంగా దసరా సంబరాలు గ్రామ గ్రామాన అంబరాన్నంటాయి. షమీ పూజలు, రావణ దహన కార్యక్రమాలు అట్టహాసంగా నిర్వహించారు. జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి, తమ కోరికలను జమ్మి చెట్టుకు సమర్పించుకున్నారు. జమ్మి పంచుతూ, ఆలింగణం ఒకరికొకరు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపు కున్నారు. పాలపిట్టను దర్శించుకున్నారు, దుర్గమాత ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొత్త బట్టలు ధరించి బాణాసంచాలు పేల్చి కుటుంబ సమేతంగా విజయ దశమిని గడిపారు. ఆయుధ పూజలు నిర్వహించారు. మానెపల్లి గ్రామంలో నాయకుడు హనుమన్న గారి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో రావణ దాహన కాండ కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అలాగే వెల్దుర్తి పట్టణంలోని శ్రీ భూ లక్ష్మమ్మ , శ్రీ వెంకటేశ్వర ఆలయాలలో, ఏర్పాటు చేసిన జమ్మి చెట్టుకు ప్రత్యేక పూజలు నిర్వహించి గ్రామ ప్రజలు ఒకరికి ఒకరు విజయదశమి శుభాకాంక్షలు తెలుపు కున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దసరా పండుగ వేడుకలు

- మెదక్ లో రావణ దహన కార్యక్రమం
- పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావు



**మెదక్ ప్రతినిది, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** మెదక్ జిల్లా వ్యాప్తంగా దసరా పండుగ వేడుకలు గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించారు.మెదక్ జిల్లా కేంద్రంలో బంగ్లచెరువు సమీపంలో ఆయుధ పూజ,దుర్గామాత పూజలు నిర్వహించి ఘనంగా దసరా వేడుకలు నిర్వహించారు.మెదక్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో గురువారం రాత్రి దసరా ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో రావణ దహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం చారు. మెదక్ నియోజకవర్గం ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. మెదక్ నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. రావణ దహన కార్యక్రమంతో దసరా ఉత్సవాలు ముగిశాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో దసరా ఉత్సవాలు కన్నుల పండువగా జరిగాయి. ఈ క్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ లు తొడుపునూరి చంద్రపాల్,మల్లికార్జున్ గౌడ్ తాజా మాజీ కౌన్సిలర్ లు , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మేడి మధుసూదనరావు టీఎన్జీవోల సంఘం మాజీ అధ్యక్షుడు మెడిశెట్టి శ్యామ్ రావు,మెదక్ పీఏసీఎస్ వైస్ చైర్మన్ కాససూర్య తేజ,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గంగాధర్, మ్యాడం బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# అహింసా మార్గంలో నడవాలి



- సమస్త విశ్వానికి శాంతి సందేశం ప్రభోదించిన జాతిపిత మహాత్మా గాంధీ
- అహింసతో దేశానికి స్వేచ్ఛను ప్రసాదించిన మహనీయుడు
- క్లాక్ టవర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన కాంగ్రెస్ యూత్ నాయకుడు చోటు ఖాన్

**ఆందోల్, అక్టోబర్ 2 (సిరి న్యూస్) :** అందోల్ నియోజకవర్గం అందోల్ జోగిపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న క్లాక్ టవర్ లో ఉన్న గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించరు. అహింస సిద్ధాంతమే ఆయుధంగా ఆంగ్లేయుల కబంధహస్తాల నుంచి భారత దేశ ప్రజలకు స్వేచ్ఛను సమస్త విశ్వానికి శాంతిని ప్రసాదించిన మహోన్నత వ్యక్తి మహాత్మా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుడు చోటు ఖాన్ అన్నారు. గురువారం మహాత్మ గాంధీ 156వ జయంతిని పురస్కరించుకొని జోగిపేట లోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మహాత్ముడి చిత్రపటానికి పూలమాల వేసి మైనార్టీ నాయకుడు చోటు ఖాన్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతావనికి స్వేచ్ఛ, స్వాతంత్ర్యం అందించడం కోసం అహింసా పద్ధతిలో శాంతియుతంగా పోరాటం చేసి అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ అన్నారు. గాంధీజీ ఎంచుకున్న శాంతి అహింస మార్గం భారతీయులకే కాదు ప్రపంచానికే స్పూర్తినిచ్చిందని కొనియాడారు. అలాంటి మహోన్నత బాపూజీ మార్గం నుంచి నేటి యువత స్పూర్తి పొంది ఆయన బాటలో పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏజిపి షాంషీర్ అడ్వకేట్, అల్లి అబ్బాస్, చోటుఖాన్, సద్దాం అరిపాన్ తదితరులు పాల్గొన్నారు.

# దసరా సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎంఆర్

- మైత్రీ గ్రౌండ్ లో ఘనంగా రావణ దహనం
- ఉత్సాహంగా పాల్గొన్న ప్రజలు
- అలయ్ బలయి చెప్పుకునీ శుభాకాంక్షలు చెప్పుకున్న ప్రజలు



**పటాన్ చెరు, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** దసరా పండుగను పురస్కరించు కొని పటాన్ చెరు పట్టణం లోని మైత్రి స్టేడియంలో గురువారం సాయంత్రం నిర్వహించిన దసరా సంబరాల్లో పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిహెచ్ఎంసి కార్యాలయం వద్ద నిర్వహించిన ధ్వజారోహన కార్యక్రమంలో పాల్గొని, జిహెచ్ఎంసి మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ వద్ద నిర్వహించిన శమీ పూజలో పాల్గొన్నారు. అనంతరం స్థానిక ప్రజా ప్రతినిధులు, పుర ప్రముఖులతో కలిసి మైత్రి స్టేడియంలో నిర్వహించిన రావణాసుర దహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించి దసరా పండుగ సందర్భంగా ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, ఎం డీ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాదిరి ప్రిథ్వీరాజ్, సీనియర్ నాయకులు జైపాల్, సపాన్ దేవ్, నరసింహ రెడ్డి, సత్య నారాయణ, దేవేందర్ రాజు, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.





## మైపాల్ రెడ్డిని పరామర్శించిన మైనంపల్లి



**మనోహరాబాద్, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** మండల కేంద్రమైన మనోహరాబాద్ తాజా మాజీ సర్పంచ్ చిటుకుల మహిపాల్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మీ గత వారం రోజుల క్రితం మృతి చెందారు. శుక్రవారం మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మనోహరాబాద్ కు వచ్చి మహిపాల్ రెడ్డిని పరామర్శించారు. ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మైనంపల్లి వెంట టిపిసిఎస్ డైరెక్టర్ జావిద్ పాషా ఉన్నారు.

## అమ్మవారి ఆశీస్సులతో సుఖసంతోషాలుగా ఉండాలి



**చిన్న శంకరంపేట, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** దుర్గామాత ఆశీస్సులతో గ్రామాలలో ఉన్న పాడిపశువులు ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరుకున్నట్లు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అన్నారు. దుర్గామాత నిమజ్జనం కార్యక్రమంలో పాల్గొని అక్కడే ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## ఆయుధాలకు పూజ చేసిన సీఐ వెంకటేష్



**సదాశివపేట. అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** విజయదశమి సందర్భంగా సదాశివపేట పోలీస్ స్టేషన్లో సీఐ వెంకటేష్ ఆయుధాలకు పూజ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐ వెంకటేష్ మాట్లాడుతూ విజయదశమి సందర్భంగా ఆయుధాలకు పూజ నిర్వహించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరి జీవితాల్లో చేసే మంచి పనిలో విజయం సాధించాలని ఆ దుర్గామాతకు మనసారా వేడుకోవడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు, కానిస్టేబులు, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సంబరాలు




**గుమ్మడిదల, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండలంలోని గ్రామాలలో గాంధీ జయంతి సందర్భం గా విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. గురువారం గాంధీ జయంతి ని పురస్కరించుకొని అన్ని పార్టీల నాయకులు గాంధీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు దేవాలయ కమిటీ అధ్యక్షులు మద్దుల బాల్ రెడ్డి, రైతు సంఘం వద్ద గాంధీ జయంతి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మారెడ్డి, డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి, మంద భాస్కర్ రెడ్డి, లక్ష్మణ్, బుచ్చ గారి బాల్ రెడ్డి ఇతరులు పాల్గొన్నారు.

# పోరాట ఫలితమే నైబర్ హుడ్ సెంటర్స్



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరా క్రాంతి పథకం ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్ హుడ్ సెంటర్స్ లో పని చేస్తున్న సిబ్బందికి వేతనాలు పెంచుతు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం పట్ల వికలాంగుల హక్కుల జాతీయ వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య, సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు యం బస్వరాజు, కార్యదర్శి కె నర్సిములు హర్షం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, హెచ్ఆర్ పాలసీ అమలు కోసం, రెగ్యులరైజ్ చేయాలని 2024 నుండి ఎన్ పి ఆర్డీ ఆధ్వర్యంలో దశల వారీగా ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరిగింది. సెర్ప్ ఆధ్వర్యంలో నడుస్తున్న నైబర్హుడ్ సెంటర్స్ లలో పని చేస్తున్న కార్యకర్తలు, ఎర్లీ ఇంటర్వెన్షన్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్,ఆయా రిహాబిలిటేషన్ ప్రొఫెషనల్స్ పని 225 మంది పని చేస్తున్నారు.వీరు అతి తక్కువ వేతనాలతో గత 15 సంవత్సరాలనుండి పని చేస్తున్నారు. గత ప్రభుత్వం సెర్ప్ లో పని చేస్తున్న అనేక మంది సిబ్బందిని రెగ్యులరైజ్ చేసి వేతనాలు పెంచింది. కానీ ఎన్.హెచ్.సి లలో పని చేస్తున్న సిబ్బందిని పట్టించు కోలేదు. ఎన్ పి ఆర్డీ, ఎన్.హెచ్.సి ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంత్రి సీతక్క, సెర్ప్ సీఈఓ, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. 2025 ఫిబ్రవరి 25 నాడు సెర్ప్ సీఈఓ తో సుదీర్ఘంగా చర్చించడం జరిగింది.చర్చల సందర్భంగా కార్యక ర్తలకు ప్రస్తుతం ఇస్తున్నా 5000 నుండి 13,650 లకు, సి ఆర్ పి లకు 5000 నుండి 13,650 లకు, ఆయాలకు 4000 నుండి 7800 లకు,రిహ్యాబిలిటేషన్ ప్రొఫెషనల్స్

- **సిబ్బందికి వేతనాల పెంపు**

లకు 21,000 నుండి 36,000 లకు పెంచుతామని హామీ ఇచ్చారు. హామీ అమలు చేయడానికి ప్రభుత్వం కాలయాపన చేస్తుంటే 2025 జూలై 23 నాడు సెర్ప్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది.అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు పెంచుతు ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. పెంచిన వేతనాలు 2025 ఏప్రిల్ నుండి అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయం చేసింది. ప్రతి నెల మొదటి వారంలోనే వేతనాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకో వాలని, పెండింగ్లో ఉన్న పెరిగిన వేతనాలను అక్టోబర్ నెలలో ఏరియర్స్ కలిపి చెల్లించాలని డిమాండ్ చేస్తుంది. వేతనాల పెంపు కోసం పోరాడిన పట్టుద లతోనే హెచ్ ఆర్ పాలసీ,ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు ప్రభుత్వంపై ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది. హక్కుల సాధన కోసం కార్యకర్తలు అందరు ఐక్యంగా పోరాడాలని పిలుపునిస్తుంది.

# పేటలో దసరా వేడుకలు

**సదాశివపేట, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** సదాశివపేటలో దసరా వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం నాడు స్థానిక రామ కళామందిరం నుండి దుర్గ మాత ఉత్సవ విగ్రహాన్నికి పూజలు నిర్వహించి ఊరేగింపుగా దుర్గ భవాని మందిరం వరకు వెళ్లడం జరిగింది. దుర్గామాత మందిరం వద్ద శమీ వృక్షానికి పూజలు నిర్వహించి, వృక్షం నుండి అక్కడ ఉన్న భక్తులు తీసుకోవడం జరిగింది. అనంతరం మున్సిపాలిటీ ఆధ్వర్యంలో దసరా వేడుకల్లో వివిధ రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు. దసరా పండుగ ఉద్దేశించి రాజకీయ నాయకులు తమ సందేశానిస్తూ చెడుపై మంచి ఎన్నిటికైనా గెలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ చింత గోపాల్, నాయకులు చింత సాయినాథ్, శివరాజ్ పాటిల్, మునిపల్లి సత్యనారాయణ, పిల్లోడి విశ్వనాథం, కోదూరి అంజయ్య, చిన్న పటేల్, కొత్త గొల్ల శేఖర్, కంది కృష్ణ,



కోదూరి శరత్ చంద్ర, కోదూరి రమేష్, అశోక్ గౌడ్, రామకృష్ణ, సుధాకర్, మల్లికార్జున శంకర్ భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి దామోదర రాజనర్సింహకు విజయదశమి శుభాకాంక్షలు

**అందోల్, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** దసరా పండగ పురస్కరించుకొని సంగారెడ్డిలో తన స్వగృహంలో మంత్రి దామోదర్ రాజనర్సింహా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా నిర్వహించే దసరా పండగ సందర్భంగా ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారి దీవెన ప్రజలందరికి ఉండాలని ఆయన అన్నారు. ఈకార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ చిట్యాల మధు, మాజీ కౌన్సిలర్ సురేందర్ గౌడ్, మాజీ కౌన్సిలర్ ప్రదీప్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ ప్రవీణ్ కుమార్, మాజీ కౌన్సిలర్ శరత్ బాబు, కాంగ్రెస్ నాయకులు గుర్రపు కృష్ణ, కొశికే రాజశేఖర్, బేగరి అనిల్, ఆకుల నందు, అందరు కలిసి మంత్రి దామోదర రాజనర్సింహకీ దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.



## గుమ్మడిదల మండల విద్యాధికారిగా పౌలీనా



**గుమ్మడిదల అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** గుమ్మడిదల మండల విద్యాధికారిగా పౌలీన బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఎక్కడ పనిచేసిన రాంబాబు పదవి విరమణ చేయడంతో అన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పౌలీనాకు గుమ్మడిదల మండల విద్యాధి కారిగా ఉత్తర్వులు సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి జారీ చేశారు. ఆమె బాధ్యతలు స్వీకరించారు.

## జిల్లాస్థాయి సౌత్రన్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్ 2025కు దరఖాస్తులకు ఆహ్వానం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** సంగారెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు జిల్లాలోని సమస్త మండల విద్యాధికారులకు ప్రత్యేక అధికారులకు మరియు అన్ని యాజమాన్యాల ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు జిల్లాస్థాయి సౌత్రన్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్ 2025 కు దరఖాస్తులకు, అన్ని యాజమాన్యల ఉన్నత పాఠశాల 8 నుండి 10 వ తరగతి విద్యార్థులకు ప్రధాన అంశము మానవ జాతి ప్రయోజనం కోసం శాస్త్ర సాంకేతికత అనే ప్రధాన అంశము పైన జిల్లా స్థాయి సైన్స్ డ్రామా ఫెస్టివల్ తేదీ 09 అక్టోబర్ 2025 ఉదయం10.30 గంటలకు జిల్లా సైన్స్ కేంద్రం, సంగారెడ్డి యందు నిర్వహించబడుతుంది. ఉప అంశాలు 1. విజ్ఞాన శాస్త్రంలో మహిళలు, 2. స్మార్ట్ వ్యవసాయం, 3. డిజిటల్ ఇండియా జీవితాలను శక్తివంతం చేయడం, 4. అందరికి పరిశుభ్రత, 5. హరిత సాంకేతికతలు డ్రామా ఫెస్టివల్ 2025,మూల్యాంకనం క్రింది విధముగా ఉంటుంది. షరతులు స్టేజి ఏర్పాటు తో కలిపి డ్రామా 30 నిమిషాలు దాటకూడదు, ప్రతీ టీమ్ లో ఒక డైరెక్టర్,స్క్రిప్ట్ రైటర్ కలిపి 10 మంది దాట కూడదు. జిల్లాలోని సమస్త మండల విద్యాధికారులు మండల స్థాయిలో సైన్స్ డ్రామా ఫెస్టివల్ లో ప్రథమ స్థానం సాధించి జిల్లా స్థాయిలో పాల్గొనే విద్యార్థుల వివరాలు తేదీ 07 అక్టోబరు 2025 సాయంత్రము 5.00 గంటల వరకు జిల్లా సైన్స్ అధికారి వాట్సాప్ నెంబర్ 6302290235 కు పంపించగలరని సూచించనైనది. ఇతర వివరాలకు డీఎస్ఓ ను 6302290235 లో సంప్రదించగలరని సంగారెడ్డి జిల్లా విద్యాశాఖాధికారి, ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ఎమ్మెల్యేకు దసరా శుభాకాంక్షలు తెలిపిన స్థానిక నాయకులు



**గుమ్మడిదల అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** పటాన్చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి గుమ్మడిదల మండల నాయకులు కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియ జేశారు. గుమ్మడిదల మండల మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ నేతృత్వంలో స్థానిక పటాన్ చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని శుక్రవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ సందర్భంగా శుభాకాంక్షలు తెలి యజేశారు. మా మండలంలో అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు తమ వంతు పూర్తి సహాయ సహకారాలు అందించి అభివృద్ధి పథంలోకి తీసుకుపోయే విధంగా కృషి చేయాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో దోమడుగు మాజీ సర్పంచ్ రాజశేఖర్, అన్నారం తుపాకుల రాజు, ఫయాజ్, కొత్తపల్లి మల్లేష్ గౌడ్, అమ్మవారి ప్రవీణ్ రెడ్డి, హుస్సేన్ సయ్యద్ పాష తదితరులు పాల్గొన్నారు.

## జాతిపితా మహాత్మా గాంధీ జయంతి



**అందోల్, అక్టోబర్ 3 (సిరిన్యూస్) :** అందోల్ నియోజకవర్గం ఆందోల్ జోగిపేట మున్సిపల్ పరిధికార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య ఉద్యమ నాయకుడు, అహింసా సిద్ధాంతానికి మార్గదర్శకుడు మహాత్మా గాంధీ. ఆయన సత్యం, అహింస, సామరస్యంతో కూడిన తత్వాలు నేటి తరానికి కూడా మార్గదర్శకాలు. మనమంతా గాంధీ సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజంలో శాంతి, ఐకమత్యం మరింత బలపడుతుంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఏ రవీందర్, శానిటైజర్ ఇన్స్పెక్టర్ వినయ్, రాములు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా భజన చిటికెలాట



**జహీరాబాద్. అక్టోబర్.3 (సిరి న్యూస్):** ఘనంగా భజన చిటికెలాట హనుమాన్ మందిర్. గణేష్ కట్ట అల్గోల్. కమిటీ వారు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం. హిందూ సాంప్రదాయ పద్ధతిగా. అల్గోల్ గ్రామంలో. ప్రతి సంవత్సరము. ఘనంగా నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో. గ్రామ కుల పెద్దలు. అధిక సంఖ్యలో పాల్గొని. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో. అల్గోలు గణేష్ కట్ట కమిటీ వారు. సి రేవనప్ప. టీ నర్సింలు. సి బసవరాజ్. సి ప్రవీణ్. డి రవీందర్ రెడ్డి. సి నరసింహారెడ్డి. ఏ గురువన్న. పి వెంకన్న. శ్రీకాంత్ రెడ్డి. డాక్టర్ రాజశేఖర్ రెడ్డి. శ్రీ శ్రీను. కే మాణిక్. కే సంగయ్య. శ్రీ శ్రీకాంత్. వి మహేష్. శ్రీ వెంకన్న. బక్కప్ప. డి లక్ష్మారెడ్డి. కే సంజీవరెడ్డి. కే సంగారెడ్డి. తదితరులు పాల్గొన్నారు



# గ్లోబల్ టాప్ సైంటిస్టుల జాబితాలో 46 స్థానాలు ఐఐటీ హైదరాబాద్‌వే

• పరిశోధనా ప్రావీణ్యానికి నిదర్శనం

**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :**స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ సంయుక్తంగా విడుదల చేసిన ప్రపంచ టాప్స్ 2శాతం శాస్త్రవేతల జాబితా-2025లో, ఐఐటి హైదరాబాద్ కి చెందిన 31 మంది అధ్యాపకులు 46 స్థానాలను దక్కించుకున్నారు. పరిశోధన ఆవిష్కరణలలో తన పెరుగుతున్న స్థాయిని మరోసారి నిరూపిస్తూ, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్, స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ సంయుక్తంగా విడుదల చేసిన ప్రతిష్ఠాత్మక ప్రపంచ టాప్ 2శాతం శాస్త్రవేత్తల జాబితా 2025లో 46 స్థానాలను సాధించింది. ఈ గుర్తింపు రెండు విభాగాలలో లభించింది కెరీర్ లాంగ్ రీసెర్చ్ ఇంపాక్ట్ (17 మంది అధ్యాపకులు) సింగిల్-ఇయర్ రీసెర్చ్ ఇన్ఫ్లుయెన్స్ 2024 (29 మంది అధ్యాపకులు), కలిపి 31 మంది అధ్యాపకులు మొత్తం 46 స్థానాలను సంపాదించడం విశేషం ఇది గత సంవత్సరం 26 మంది అధ్యాపకులు 33 స్థానాలు పొందిన దానితో పోలిస్తే గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. ఈ ప్రపంచ స్థాయి ర్యాంకింగ్లో శాస్త్రవేత్తలను సైటేషన్లు, ఐడి-ఇండెక్స్, సహరచయితల ఆధారంగా సవరించిన సైదీషన్లు, ఇతర ప్రమాణిత బిబ్లియోమెట్రిక్ సూచీలు ఆధారంగా అంచనా వేస్తారు. ఇది ఆయా రంగాల్లో శాస్త్రవేతల అంతర్జాతీయ ప్రభావాన్ని ప్రతిబింబిస్తుంది. ఈ సందర్భంగా ఐఐటి హైదరాబాద్ బోర్డు ఆఫ్ గవర్నర్స్ చైర్మన్ డాక్టర్ బి.వి.ఆర్. మోహన్ రెడ్డి అభినందనలు తెలియజేస్తూ అన్నారు.ఈ అద్భుత విజయమే ఐఐటి హైదరాబాద్లోకి పరిశోధన, ఆవిష్కరణల పట్ల ఉన్న కట్టుబాటుకు నిదర్శనం ఇది మాగ్లోబల్ రీసెర్చ్ హబ్ ఉన్న స్థాయిని మరింత బలపరుస్తూ, అధ్యాపకుల ప్రతిభ, అంకితభావాన్ని స్పష్టంగా చూపిస్తుంది. స్టాన్ఫర్డ్ టాప్ 2శాతం జాబితా గురించి స్టాన్ఫర్డ్ యూనివర్సిటీ బృందం రూపొందించిన ఈ గ్లోబల్ ర్యాంకింగ్ ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల మంది పరిశోధకులను విశ్లేషించి, టాప్ 2శాతం శాస్త్రవేత్తలను గుర్తిస్తారు. ఈ జాబితా ప్రతి సంవత్సరం రెండు వేరియంట్లలో ప్రచురించబడుతుంది: సింగిల్-ఇయర్ ఇంపాక్ట్ ఆ సంవత్సరంలో పరిశోధకుల పనితీరును చూపిస్తుంది. కెరీర్-లాంగ్ ఇంపాక్ట్- ఇప్పటి వరకు మొత్తం పరిశోధనా ప్రస్థానాన్ని అంచనా వేస్తుంది.

## మహాత్మా గాంధీకి నివాళి



**సదాశివపేట. అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** భారత జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఘనంగా నివాళర్పించారు. సదాశివపేట పట్టణంలోని గాంధీ విగ్రహానికి బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పూల మాల వేసి నివాళర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ సత్యం, అహింసా మార్గంలో ఏదైనా చేయగలం, సాధించగలం అని నిరూపించిన వ్యక్తి మహాత్మా గాంధీ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.గ్రామాలు అభివృద్ధి చెందాలని గాంధీజీ కలలు కనేవారు. గాంధీ కలలుకన్న గ్రామ స్వరాజ్యాన్ని సీఎం కేసీఆర్ నిజం చేస్తే, ప్రస్తుత రేవంత్ సర్కార్ 22 నెలల పాలనలో గ్రామీణ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం చేయబడిందని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు చిల మల్లన్న, నాయకులు పిల్ల గుల్ల వీరేశం, నాగుల విజయ్ కుమార్, ముబీన్, శ్రీనివాస్, దిడ్డిగే నాగేష్, షమీ, కాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## విజయదుర్గాదేవిగా భద్రకాళీ మాత



**గుమ్మడిదల, సెప్టెంబర్ 3 (సిరి న్యూస్) :**భద్రకాళి సహిత వీరభద్ర స్వామి శరన్నవరాత్రుత్సవాలలో భాగంగా గురువారం విజయదుర్గాదేవి అలంకరణలో భద్రకాళీ మాత భక్తులకు దర్శనమిచ్చింది. తొమ్మిది రోజులపాటు అమ్మవారికి రోజుకు అలంకరణ చొప్పున అర్చకులు అలంకరించడంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు దసరా పండుగను పురస్కరించుకొని విజయదుర్గాదేవిగా అలంకరించడంతో అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చింది. ఆలయం ముందు గల హోమగుండంలో ఆలయ కమిటీ చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి దంపతులు హోమ కార్యక్రమాన్ని నిర్వహించారు. విజయదశమి పండుగ రోజు భక్తులు భారీగా ఆలయానికి చేరుకొని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సోమయ్య, అర్చకులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ప్రభాకర్ కు దసరా శుభాకాంక్షలు తెలిపిన బీఆర్ఎస్ నాయకులు



**సంగారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 3 (సిరి న్యూస్) :** సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ కి దసరా శుభాకాంక్షలు తెలిపిన నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు సదాశివపేట ఎమ్మెల్యే నివాసం వద్ద సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయానికి బి ఆర్ ఎస్ పార్టీ ముఖ్య నేతలు, నాయకులు ,కార్యకర్తలు వచ్చి ఎమ్మెల్యే ని కలసి జమ్మి బంగారం ఇచ్చి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఆనందంగా, సుఖశాంతులతో ఉండాలని, ప్రతి ఇంటిలో సిరిసంపదలు అలముకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఎమ్మెల్యేని కలసిన వారిలో నియోజకవర్గ brs పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ ఆత్మ గౌరవ పతాక ఆవిష్కరణ

**సెప్టెంబర్ 3.(సిరి న్యూస్) :**న్యాల్కల్ మండలం. న్యామ్తాబాద్ గ్రామంలో శరణప్ప, సంగమేష్ ఆధ్వర్యంలో జైరాజ్ మాదిగ న్యాల్కల్ మండల ఇంచార్జి సమన్వయంతో ఏర్పాటు చేసిన ఆత్మ గౌరవ పతాక ఆవిర్భావ వేడుకలో ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఆయుధాల రాంచందర్ ఎంఈఎఫ్ జిల్లా అధ్యక్షులు మరియు అబ్రహం మాదిగలు మాట్లాడుతూ సామాజిక న్యాయం పునాదిగా ముప్పైఏళ్ల పాటు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం అలుపెరుగని పోరాటం చేసి విజయం సాధించి మాదిగ జాతి ఆత్మ గౌరవ ప్రతీకగా భారతీయ సమాజంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారు నిలిచిపోయారని కొనియాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆంధ్ర రాయలసీమ ప్రాంతాల్లో సైతం ఉద్యమం నడిపిన చరిత్ర ఎమ్మార్పీఎస్ కు మాత్రమే దక్కిందని అన్నారు. ప్రమోషన్లలో రిజర్వేషన్లు సాధించిన ఘనత ఒక్క ఎమ్మార్పీఎస్ దేనని అన్నారు.ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం పరిరక్షణ ఉద్యమం చేసి చట్టాన్ని కాపాడిందన్నారు. ఎమ్మార్పీఎస్ నడిపిన గుండె జబ్బు పిల్లల ఉద్యమం చేసి దేశవ్యాప్త ఆరోగ్యశ్రీ పథకం రావడానికి స్ఫూర్తి



నిచ్చిందని అన్నారు.వృద్ధులు వికలాంగులు వితంతువులు పెన్షన్లు పెరగడానికి ఎమ్మార్పీఎస్ చేసిన ఉద్యమ ఫలితం అన్నారు. ఆకలి కేకల ఉద్యమ యాత్రతో రేషన్ బియ్యం పెంపు జరిగిందన్నారు. అమరవీరుల తల్లుల కడుపుకోత ఉద్యమంతో అమరుల కుటుంబాలకు న్యాయం జరిగేలా చేసిందని అన్నారు.ఇలాంటి ఎన్నో సామాజిక ఉద్యమాలు నిరంతరం చేసి సమాజంలోని అన్ని వర్గాలకు అండగా ఎమ్మార్పీఎస్ నిలిచిందని అన్నారు ఇట్టి కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు...ఉల్లాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ జహీరాబాద్ నియోజకవర్గ ఇంచార్జి,నిర్మల్ కుమార్ మాదిగ మొగుడంపల్లి మండల అధ్యక్షులు,శాంత కుమార్,నర్సింహా రెడ్డి, గొల్ల శామ్, వడ్ల మొగులయ్య, సుక్కప్ప, రూబెన్, సొలొమోను, రత్నమ్మ, కనకమ్మా,సంగప్ప,సంజీవ్, గంగమ్మ, జాషువా,శ్రీను, యోహాను, యేసు, షాంరావ్ తదితరులు పాల్గొన్నారు..

## శుభ్రం లేని జహీరాబాద్ ఆర్టీసీ డీలక్స్ బస్సు




**జహీరాబాద్. సెప్టెంబర్.03(.సిరి న్యూస్) :** శుభ్రత లేని. జహీరాబాద్ ఆర్టీసీ డీలక్స్ బస్సు.దుర్వాసనతో అవస్థలు పడుతున్నా ప్రయాణికులు. జహీరాబాద్ డిపోకు చెందిన ఆర్టీసీ. డీలక్స్ బస్సు లోపల. శుభ్రం చేయకుండానే. బయటకు పంపిస్తున్న ఆర్టీసీ సిబ్బంది ప్రయాణికుల నుండి డీలక్స్ చార్జీలు వసూలు చేస్తు ప్రయాణికులకు సౌకర్యంగా ఉంచకుండ ప్రయాణికుల సహనాన్ని పరీక్షించడం ఎంతవరకు సబబు అని ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా. జహీరాబాద్ డిపో మేనేజర్ గారు.స్పందించాలని. ప్రయాణికులు కోరుతున్నారు

